ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ ప్రగతి ప్రయాణంలో, భాగస్వాములు కావడానికి ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం ఈ ఉదయం కోల్‌కతా చేరుకున్నారు.

3. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 2 లక్షల 86 వేల కోట్ల రూపాయల మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది.

---------------------------------

**EARLY PM-ROZGAR MELA**

భారతదేశ ప్రగతి ప్రయాణంలో భాగస్వాములు కావడానికి ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 19వ 'రోజ్‌గార్ మేళా'ను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. దేశ యువతకు అవకాశాలు,

ఉపాధి, అంతర్జాతీయ అనుభవాన్ని అందించే లక్ష్యంతో భారత్ ప్రపంచంలోని వివిధ దేశాలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ అత్యంత విశ్వసనీయమైన సప్లై చైన్ భాగస్వామిగా ఎదుగుతోందని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

**BYTE-NARENDRA MODI**

2047 నాటికి భారత్ ను 'వికసిత్ భారత్' గా మార్చాలనే నిబద్ధతతో ప్రతి భారతీయుడూ శ్రమిస్తున్నారని, ఈ లక్ష్య సాధన కోసం దేశం పలు రంగాలలో పెట్టుబడులు పెడుతోందని మోదీ అన్నారు. దేశ యువత కోసం సరికొత్త ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నామని తెలియజేశారు.

**BYTE-NARENDRA MODI**

ఈరోజు జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా ఎంపికైన 51 వేలకు పైగా యువతకు నియామక పత్రాలను అందజేశారు. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాలలో ఈ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. ఎంపికైన ఈ కొత్త అభ్యర్థులు రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖతో పాటు పలు విభాగాలలో చేరనున్నారు.

**NSD**

---------------------------

**KISHAN REDDY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనల నుంచి పుట్టిన రోజ్గార్ ద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 218 మంది యువతీ, యువకులకు ఆయన స్వయంగా ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ....

**బైట్ కిషన్ రెడ్డి**

అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ....

ఈ నియామక పత్రం కేవలం కాగితం కాదని, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామ్యమయ్యే ఒక 'సంకల్ప పత్రం' అని అభివర్ణించారు.

**PTC - HYD**

--------------------------------

## Mark Rubio Visit

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం ఈ ఉదయం కోల్‌కతాకు చేరుకున్నారు. కాగా మార్కో రుబియో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా భారత్ అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం,, వాణిజ్యం, రక్షణ, ఇంధన భద్రత, సాంకేతికత, ఇండో-పసిఫిక్ వ్యూహంలో సహకారాన్ని విస్తరించడం పై ఆయన కీలక చర్చలు జరుపుతారు. భారత్లో అమెరికా రాయబారి సెర్గియో గోర్, కోల్‌కతా విమానాశ్రయంలో రూబియోకు స్వాగతం పలికారు. రూబియో కోల్కతాలోని మదర్ హౌస్, సెయింట్ థెరిసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ప్రధాన కార్యాలయం, చిల్డ్రన్స్ హోమ్‌ను సందర్శించారు.ఈ సాయంత్రం ఆయన న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సమావేశం అవుతారని సోషల్ మీడియా పోస్టులో గోర్ తెలియజేశారు. ఈ పర్యటనలో రూబియో ప్రధానంగా రక్షణ భాగస్వామ్యాలు, అధునాతన సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలు, QUAD ప్రణాళికలో సహకారం తో సహా  కీలక వ్యూహాత్మక రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడం పై చర్చిస్తారు. రూబియో రేపు  విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపి, యూఎస్ ఎంబసీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరవుతారు. భారత్ ఆతిథ్యం ఇస్తున్న క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొంటారు.

**NSD**

------------------------------

## RBI

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో 2 లక్షల 86 వేల కోట్ల రూపాయల మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - ఆర్‌బిఐ ఆమోదం తెలిపింది. కేంద్ర బ్యాంక్ చేసిన అత్యధిక డివిడెండ్ చెల్లింపులలో ఇది

ఒకటిగా నిలిచింది. నిన్న ముంబైలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల  సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా గత ఏడాదితో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో తమ స్థూల ఆదాయం 26.42 శాతం పెరిగిందని, ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**---------------------------**

**GOVT-DIESEL**

భారత్ లో పెట్రోల్, డీజిల్ నిలువలు తగినంతగా అందుబాటులో ఉన్నాయని, దేశవ్యాప్తంగా సరఫరాలు స్థిరంగా కొనసాగుతున్నాయని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. , భయాందోళనలతో కొనుగోళ్లు చేయవద్దని, వాస్తవ అవసరానికి అనుగుణంగా మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని మంత్రిత్వ శాఖ ప్రజలకు సూచించింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా నిరంతర సరఫరా పర్యవేక్షణ, సమన్వయ పంపిణీ ద్వారా కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో తాత్కాలికంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొంది.

**NSD**

**---------------------------**

**FUEL PRICE HIKE**

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఈ రోజు లీటరుకు 91 పైసల వరకు పెరిగాయి. ఇరాన్ ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిలో అంతరాయాల కారణంగా అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరగడంతో ఇంధన ధరలు గత పది రోజుల్లో దాదాపు ఐదు రూపాయలు పెరిగాయి.

**NSD**

**---------------------------**

**MP-UCC**

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నిన్న సచివాలయంలో **ucc.mp.gov.in** వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా పౌరులు, రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు ప్రతిపాదిత UCCపై తమ అభిప్రాయాలను, సూచనలను **జూన్ 15**వ తేదీ లోపు తెలియజేయవచ్చు.

కాగా అంతకుముందు ఏప్రిల్‌లో ఉమ్మడి పౌర స్మృతి అమలు అంశాలను పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి **జస్టిస్** రంజనా ప్రకాష్ దేశాయ్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ కమిటీ వివాహం, విడాకులు, వారసత్వం, భరణానికి సంబంధించిన వివిధ చట్టాలను అధ్యయనం చేయడంతో పాటు, ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల UCC విధానాలను కూడా పరిశీలిస్తుంది.

**NSD**

**---------------------------**

**CBI-NEET PAPER LEAK PROBE**

నీట్ పరీక్ష పేపర్ లీక్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ- సీబీఐ పుణెలో మరో మహిళను అరెస్టు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిపుణురాలిగా నియమించిన మనీషా హవల్దార్‌ను నిందితురాలిగా గుర్తించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, లాతూర్, అహల్యానగర్‌లలో 11 మంది నిందితులను అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల సీబీఐ సోదాలు నిర్వహించి, నేరానికి సంబంధించిన పత్రాలతో పాటు ల్యాప్‌టాప్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుంది.

**NSD**

**---------------------------**

**BRICS WOMENS MEETING**

భారత్ అధ్యక్షతన, కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రెండవ 'బ్రిక్స్ మహిళల కార్యవర్గపు సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ మాలిక్ నిన్న వర్చువల్ గా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య ప్రాధాన్యత గల రంగాల్లో పురోగతి సహకారంపై అనిల్ మాలిక్ చర్చించారు.

**NSD**

**---------------------------**

**Amith shah**

మౌంట్ ఎవరెస్ట్ శిఖరంపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ - ఐటీబీపీ మొట్టమొదటి మహిళా పర్వతారోహణ బృందాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.అత్యంత కఠినమైన భూభాగం , తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో ఈ అద్భుతమైన ఘనతను సాధించి '... దేశ ముందు అనే సూత్రాన్ని ఐటీబీపీ బృందం ప్రతిబింబించిందని సామాజిక మద్యం పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేయగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 200 పరుగులే చేసింది.

**NSD**

---------------------------

**TAPAN DP-I 22.05.2026**

**EARLY PM-ROZGAR MELA**

Prime Minister Narendra Modi today said the world is eager to be a part of India’s growth journey. Addressing the 19th Rozgar Mela through video conferencing, Mr Modi said that the country is also partnering with the various countries of the world, aimed at providing opportunities, employment, and global exposure to the youth of the nation. The Prime Minister noted that India is becoming the trusted supply chain partner of the globe.

**BYTE-NARENDRA MODI**

Mr Modi added that every Indian is working with the commitment to make India Viksit Bharat by 2047 and to achieve this country is investing in several sectors. The Prime Minister highlighted that new employment opportunities are being created for the youth of the country

**BYTE-NARENDRA MODI**

In the 19th edition of Rozgar Mela today, more than 51 thousand appointment letters to newly appointed youth in various Government departments and organisations were distributed. The Rozgar Mela was held at 47 locations across the country. The newly recruited candidates, selected from across the country, will be joining various Ministries and Departments including the Ministry of Railways, Home Affairs, Health and Family Welfare and Department of Higher Education among others.

**SAKLEN/RISHU/1146HRS**

**SWATI :: JAIRAJ MP-I 23.05.26**

**MP-UCC**

The Madhya Pradesh government has taken an important step towards the Uniform Civil Code (UCC). Chief Minister Mohan Yadav launched the website ucc.mp.gov.in at the Secretariat yesterday. Through this portal, citizens, political parties and social organisations can share their views and suggestions on the proposed UCC. The last date for submitting feedback is 15th of June this year.

In April, the state government constituted a six-member high-level committee to examine the feasibility of implementing the Uniform Civil Code. The committee is headed by retired Supreme Court judge Justice Ranjana Prakash Desai. It will study various laws related to marriage, divorce, inheritance and maintenance, and also examine the UCC models of Uttarakhand and Gujarat. Based on its findings, the committee will submit a report to the state government.

**ABHINAV GOEL/BHOPAL/MAIL/0707 HRS.**

**SWATI DP-I 23.05.2026**

**DAY RUBIO-INDIA VISIT**

US Secretary of State Marco Rubio arrived in Kolkata this morning on a four-day visit to India. This is his maiden visit to India, marking an important step toward strengthening bilateral ties and expanding cooperation in trade, defence, energy security, technology, and Indo-Pacific s
trategy.

US Ambassador to India Sergio Gor received Mr Rubio at the Kolkata airport. Soon after his arrival, the US Secretary of State visited Mother House, the headquarters of Saint Teresa's Missionaries of Charity and the Children's Home in the city.

Mr Gor in a social media post said, Secretary Rubio will travel to New Delhi later in the day and call on Prime Minister Narendra Modi.

According to the US ambassador, the upcoming engagements will primarily focus on strengthening cooperation in key strategic sectors, including defence partnerships, advanced technologies, trade ties and collaboration under the Quadrilateral Security Dialogue (QUAD) framework.

Tomorrow, Mr Rubio will hold talks with External Affairs Minister S. Jaishankar and attend the US Embassy's Independence Day celebrations in the National capital.

On Monday, US Secretary of State is scheduled to visit Agra and Jaipur before returning to New Delhi for the Quad Foreign Ministers' meeting on Tuesday, hosted by India. Besides the US Secretary of State, Australian Foreign Minister Penny Wong and Japanese Foreign Minister Toshimitsu Motegi will also participate in the meeting at the invitation of Dr S. Jaishankar.

The External Affairs Ministry said the meeting, in line with the Quad's vision for a free and open Indo-Pacific, will review progress on ongoing initiatives and discuss regional and global issues of mutual interest.

Talking to media in Miami prior to his departure for India, Mr Rubio described India as a great ally and partner, saying there is a lot to work on together.

**ANI/PTI/CB/MEA/0831**

**Reserve Bank of India**

The Reserve Bank of India (RBI) has approved a transfer of record 2.86 lakh crore rupees as surplus to the Central Government for the financial

year 2025-26, marking one of the highest dividend payouts by the central bank. The decision was taken during the 623rd meeting of the Central Board of Directors of the RBI, chaired by Governor Sanjay Malhotra in Mumbai yesterday.

The RBI in its release said its gross income increased by 26.42 per cent during Financial Year 2025-26 compared to the previous year, while expenditure before risk provisions rose 27.60 per cent.

**SWATI MP-I 23.05.26**

**FUEL PRICE HIKE**

Petrol and diesel prices were increased by up to 91 paise per litre today, marking the third hike in less than 10 days.

In Delhi, petrol price has been increased by 87 paise to 99 rupees 51 paise per litre, while diesel has gone up by 91 paise to 92 rupees 49 paise per litre.

This is the third revision in fuel rates after a 3 rupees per litre hike on the 15th of this month, followed by a 90 paise increase on the 19th. Overall, prices have risen by nearly 5 rupees per litre in recent days. The increase comes amid a sharp surge in global crude oil prices following the Iran conflict and disruptions in the Strait of Hormuz.

**RISHU/0714 HRS**

**SWATI MP-I 23.05.26**

**BRICS WOMENS MEETING**

The Ministry of Women and Child Development convened the Second Preparatory Meeting of the BRICS Women's Working Group under India's BRICS Chairship. Secretary, Ministry of Women and Child Development, Anil Malik chaired the meeting virtually yesterday. During the meeting, Mr Malik highlighted the importance of continued cooperation among BRICS member countries in advancing shared priorities under the theme of India's BRICS Chairship. The theme this year is Building for Resilience, Innovation, Cooperation and Sustainability. Participating BRICS Member Countries exchanged views on strengthening multilateral collaboration and advancing consensus on key priority areas, including the Repository of Best Practices

and the Capacity Building Framework for Women's Digital and Financial Inclusion and Entrepreneurship. The Chair reiterated India’s commitment to promoting constructive dialogue, mutual learning, and outcome-oriented cooperation among BRICS members. He also emphasized the importance of translating discussions into actionable outcomes that contribute meaningfully to the broader BRICS agenda. <><><>

**RISHU/0733 HRS**